# డీఎంహెచ్‌ఓ పై కలెక్టర్‌కు ఫిర్యాదు



డీఎంహెచ్‌ఓ ఫైల్ ఫోటో...


SAMACHARA HAKKU PRACHARA VEDIKA

BMap India

News Channel

INWARD SECTION

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఖమ్మం డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.మాలతి పలు విధాలుగా అవినీతికి పాల్పడ్డారనీ, అమె అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు ప్రచార వేదిక అధ్యక్షులు కోయిన్ని వెంకన్న డీఎంహెచ్‌ఓ తీరుపై పలు ఆరోపణలు చేస్తూ ఈ ఫిర్యాదు చేశారు. ప్రధానంగా డీఎంహెచ్‌ఓ బాధ్యతలు తీసుకున్న దగ్గరనుండి పలు సందర్భాల్లో అవినీతికి పాల్పడినట్లు ఇప్పటికే పలు సందర్భాల్లో వివిధ దినపత్రికల్లో ప్రధాన శీర్షికలుగా వార్తలు వెలువడిన సందర్భంలో కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు ఈ ఫిర్యాదు అందడం జిల్లాలో చర్చానియాంశమైంది. ప్రధానంగా కలెక్టర్ కార్యాలయానికి చేరిన ఫిర్యాదులోని పలు కీలకాంశాలను పరిశీలిస్తే...ఖమ్మం డియంహెచ్‌ఓ మాలతి గత నాలుగేండ్లుగా అవినీతి, అక్రమాలకు, ఉద్యోగులపై కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నారని వస్తున్న ఆరోపణలపై బహిరంగ, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసు కోవాలంటూ ఫిర్యాదులో ప్రధానంగా పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో, ఖమ్మం పట్టణంలో కొన్ని ప్రయివేట్ ఆసుపత్రులు నియమ నిభంధనలకు విరుద్ధంగా నిర్వహించ బడుతున్నప్పటికీ డి.యం.హెచ్‌ఓ పెద్దమొత్తంలో లంచాలు తీసుకుంటూ నిశబ్ధంగా ఉంటున్నారనీ, ఖమ్మంలో కొందరు వైద్య రంగానికి చెందని వారు హాస్పిటల్స్ నిర్వహిస్తూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నా చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం నుండి వచ్చే అధికారులకు 2019సం. నుండి 2023.సం. వరకు కల్పించిన వసతి, భోజన, సౌకర్యాలకు రాసిన ఖర్చు లక్షల్లో అవినీతి జరిగిందనీ, 2019. సం. నుండి 2023. వరకు యన్ హెచ్ యం నిధుల ఖర్చులో యాభై శాతం ధనం అవినీతి, దుర్వినియోగం జరిగిందనీ పేర్కొన్నారు. 2019. సం. నుండి 2023 వరుకు తీసుకున్న అద్దె వాహనాలు, ప్రయాణ కార్యక్రమాలు, సంధ్య అనే మలేరియా అధికారి వాహనం లేకుండానే ఖర్చులు డ్రా, డి.యం.హెచ్‌ఓ. వారి సొంత వాహనం (బినామీ), దాని వాడకం లేకుండానే ఖర్చులు, ఆర్బియస్కె పథకంలో రూ. లక్షల్లో డ్రా చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన లేఖలో స్పష్టం చేశారు. కరోనా సమయంలో వచ్చిన రెమిడిసివర్లను మాజీ మంత్రి మమత ఆసుపత్రికి భారీగా పంపారనీ, అప్పుడు చాలా వస్తువులు, పరికరాలు కొనకుండానే కొన్నట్లు రాశారనీ, 2019. నుండి జరిగిన క్యాంపసినేట్ నియామకాలలో అక్రమాలు జరిగాయనీ, యన్ఫ్యూ ఎయస్ నిధులు, అవార్డ్ ఇన్సెంటివ్ అబ్బిదారులకు ఇవ్వలేదనీ, ఐయన్టియుసి యూనియన్ లీడరికి 2. ఏండ్ల నుండి పోస్టింగ్ ఇవ్వలేదనీ, మొత్తంగా చూస్తే గత మంత్రితో కుమ్మకై డియంహెచ్‌ఓ రూ.కోట్లు కాజేశారనీ కోయిన్ని వెంకన్న తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా డీఎంహెచ్‌ఓ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్న కథనాలు ఇటీవల పలు పత్రికల్లో రావడం, ఇటీవల కలెక్టర్ వీపీ గౌతమ్ బదిలీ కాగానే నూతనంగా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు డీఎంహెచ్‌ఓ పనితీరుపై పెద్దఎత్తున ఫిర్యాదు చెయ్యడం చర్చకు దారితీసింది. కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విషయంపై డీఎంహెచ్‌ఓను కెరటం న్యూస్ ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా కలవలేదు.

## స్పాంజ్ ఐరన్ ప్లాంట్లను

# ప్రారంభించండి

### కేంద్ర ఉక్కుశాఖ మంత్రికి తాండ్ర వినోదరావు వినతి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీజేపీ నేత తాండ్ర వినోద్‌రావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత కీలకమైన పరిశ్రమగా గుర్తింపు పొందిన స్పాంజ్‌ఐరన్ ప్లాంట్ పున:ప్రారంభం చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సంప్రదిస్తున్నారు. ఈ మేరకు తన వంతుగా లేఖలు రాస్తూ, నేరుగా కేంద్ర మంత్రులను కలిసి ప్లాంట్ ప్రతిష్టతను వివరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...ఖమ్మం జిల్లాకు తలమానికమైన పాల్వంచ స్పాంజ్ ఐరన్ ప్లాంట్‌ను పున:ప్రారం భించాలని బీజేపీ నాయకుడు తాండ్ర వినోద్ రావు విజ్ఞప్తి చేశారు. ఆయన హైదరాబాదులోని ఉక్కు శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, హెచ్‌ఎ కుమారస్వామి, స్టీల్, అండ్ హెవీ ఇండస్ట్రీస్ మం త్రులను కలిసి పాల్వంచ స్పాంజ్ ఐరన్ యూనిట్ గురించి వినతిపత్రం అందిం చారు. గతంలో సిల్లో 500 మంది ప్రత్యక్ష ఉద్యోగులు, పరోక్షంగా 5,000 మంది కార్మికులు గతంలో జీవనోపాధి పొందారని తెలిపారు. ఉత్పత్తిలో ఉత్తమ సహకా రానికి హామీ ఇవ్వడం ద్వారా ఎన్ఎండీసీ ఎస్ఐయూన్ని పునరుద్ధరించడం స్పాంజ్ ఐరన్ నుంచి కార్మికులు తమ జీవనోపాధిని పొందుతారని అదే విధంగా యూనిట్ నుంచి మరింత ఇనుమును ఉత్పత్తి చేయడానికి చాలా ప్రయోజనం ఉంటుందని తెలిపారు. పరిశ్రమ అవసరాలు ప్రస్తుతం ఎన్ఎండీసీలో ఉన్న సమస్యలు పరిష్క రించాలని ఆయన కోరారు.